## టమోటా రైతులను ఆర్థికంగా ఆదుకోండి



**తంబళ్లపల్లె నవంబర్ 8 ప్రభాతవార్త :**
మండలంలో విరివిగా టమోటా పంట పండించిన రైతులు గత మొంథా తుఫాన్ ప్రభావంతో పంట నష్టం జరగగా వచ్చిన అరకొర టమాటాలకు గిట్టుబాటు ధర లేక రైతులు రోడ్లపై పడేస్తున్నారు. తంబళ్లపల్లి మండలంలో గుండ్లపల్లి, గోపి దీన్ని, కన్నెమడుగు, దిగువపాలెం, కొటాల, రేణిమాకులపల్లి, కోటకొండ, కుక్క రాజు పల్లె, రెడ్డి కోట, ఎద్దుల వారి పల్లి, ఎర్ర సానిపల్లి పంచాయతీలలో సుమారు వెయ్యి ఎకరాలకు పైగా టమాటో పంట రైతులు వేశారు. ఎకరాకు లక్ష నుండి రెండు లక్షల వరకు ఖర్చు చేసి పండించిన పంట తుఫాను ప్రభావంతో నష్టపోయామని ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించి టమోటాలకు గిట్టుబాటు ధర కల్పించడానికి సహకరించాలని రైతులు కోరుతున్నారు.


వైఎస్ఆర్ కడప-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

ఆదివారం 09 నవంబర్ 2025




తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఏపి మంత్రి మండిపల్లి

# ఆదర్శ మూర్తి.. శ్రీశ్రీ భక్త కనకదాసు

### భక్త కనకదాసు జయంత్యుత్సవ సభలో జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు



**కడప, నవంబర్ 8 ప్రభాతవార్త :**
తత్వవేత్త, కవి, సంగీత కారుడు, స్వరకర్త అయిన “భక్త కనక దాసు“ సమాజాన్నే కాక భగవంతుణ్ణి సైతం మెప్పించిన ఆదర్శ మూర్తి అని.. జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు కొనియాడారు. శనివారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన శ్రీశ్రీ భక్త కనక దాసు జయంత్యుత్సవ కార్యక్రమానికి జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడుతోపాటు ఎస్డీసి వెంకటపతి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డిఆర్వో మాట్లాడుతూ భారతీయ తత్వవేత్త, కవి, సంగీతకారుడు, స్వరకర్త అయిన కనక దాసు కర్ణాటక సంగీతం కోసం ఎనలేని సేవ చేశారన్నారు. కర్ణాటకలో జన్మించిన ఆయన మంచి విద్యావంతులుగా సమాజాన్ని అన్నికోణాల్లో సూక్ష్మ పరిశీలన చేశారన్నారు. చిన్న వయసులోనే నరసింహ స్తోత్రం, రామ ధ్యాన మంత్రం, మోహన తరంగిని అనే కవిత్వాలను రచించారన్నారు. సాధారణ కన్నడ భాషలో కనకదాసు ఎన్నో కీర్తనలను రచించి ఆలపించారన్నారు. కీర్తనలు రచిస్తూ.. వేదంతాన్ని అభ్యసించి గొప్ప కృష్ణ భక్తుడిగా ఆయన పేరు గడించారన్నారు. కనక దాసు సైన్యంలో కూడా పని చేసినట్లు అతని కీర్తనలు ఆధారంగా తెలుస్తోందన్నారు. ఒకసారి యుద్ధంలో తీవ్రంగా గాయపడిన కనకదాసు అనూహ్య రీతిలో ప్రమాదం నుండి తప్పించుకుని, ఆ తర్వాత సైన్యం నుండి బయటకు వచ్చి తత్వ జ్ఞానాన్ని అలవరచుకుని కృష్ణ భక్తుడిగా సుప్రసిద్ధులయ్యారన్నారు. కురవ కులానికి చెందిన కనకదాసు కూడా అప్పట్లో కుల వివక్షతను ఎదుర్కొన్నారన్నారు. అయితే అయిన భక్తికి మెచ్చిన ఆ కృష్ణ భగవానుడే సాక్ష్యాత్తు ఆయనకు ఆలయ ప్రవేశం సుగమం చేయడంతో కనకదాసు భక్తి సమాజంలో ప్రసిద్ధిగాంచిందని.. భక్త కనకదాసు చరితాన్ని గుర్తు చేశారు. కార్యక్రమానికి ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించిన ముఖ్య అతిథులు శ్రీశ్రీ భక్త కనకదాసు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి అమూల్యమైన సందేశాన్నిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి వెల్ఫేర్ అధికారులు, బిసి కార్పొరేషన్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యం..

- జిల్లా వ్యాప్తంగా రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు



**కడప క్రైం, నవంబరు 8, ప్రభాతవార్త:**
కర్నూలు రేంజ్ డీఐజీ డా.కోయ ప్రవీణ్ ఆదేశాలతో జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఉత్తర్వుల మేరకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీసు స్టేషన్ల పరిధిలో ఈ కార్యక్రమాలు జరిగాయి. పోలీసు అధికారులు మాట్లాడుతూ రోడ్డు భద్రతా నియమాలు పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా వాహనదారులకు పలు సూచనలు చేశారు. మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని, అలా చేస్తే వారి తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఇది ప్రాణాలను కాపాడుతుందన్నారు. వేగంగా, అతిగా లోడ్ చేసి వాహనాలు నడపడం ప్రమాదకరమని దీని వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం అత్యంత ప్రమాదకరమని, డ్రంకన్ డ్రైవ్‌పై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రోడ్డు భద్రతపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాలను నిర్వహించారు. ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించి సురక్షిత ప్రయాణాలు చేయాలని పోలీసులు కోరారు.

## సమసమాజ స్థాపనకు కనకదాస సేవలు ఆదర్శనీయం

**కడప క్రైం, నవంబరు 8, ప్రభాతవార్త:**
సామాజిక సంస్కర్త, గొప్ప కవి శ్రీ భక్త కనకదాస జయంతి వేడుకలను శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు జరిగిన ఈ కార్యక్రమానికి అదనపు ఎస్పీ (ఏఆర్) బి.రమణయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన భక్త కనకదాస చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సామాజిక తత్వవేత్తగా స్వరకర్తగా భక్త కనకదాస తన కీర్తనలు, రచనల ద్వారా సమాజంలోని అసమానతలను, కులవ్యవస్థపై ప్రజల్లో చైతన్యం తెచ్చారన్నారు. సామాజిక రుగ్మతల నిర్మూలనకు కనకదాస చేసిన సేవలు శ్లాఘనీయమన్నారు. మానవత్వపు విలువలే అత్యున్నతమని చాటి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు శివరాముడు, టైటస్, సోమశేఖర్ నాయక్, శ్రీశైలరెడ్డి, ఆర్ఎస్సైలు వెంకటేశ్వర్లు, చూడామణి వర్మ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడలు యువతలో ఆత్మవి శ్వాసం పట్టుదల పెంచుతాయి



క్రీడారులతో నిర్వాహకులతో ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి

**పులివెందుల నవంబర్ 8, ప్రభాతవార్త :**
క్రీడలు యువతలో ఆత్మవి శ్వాసం, క్రమశిక్షణ, పట్టుదల పెంచుతాయి అని శాసన మండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి అన్నారు. పులివెందుల వైయస్సార్ ఇంటిగ్రేటెడ్ క్రీడా ప్రాంగణంలో 35వ సబ్ జూనియర్ బాలురు, బాలికల కబడీ ఛాంపియన్‌షిప్ క్వార్టర్ ఫైనల్ పోటీలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి క్రీడాకారులతో మాట్లాడి, వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. క్రీడల ద్వారా శారీరక దృఢతతో పాటు మానసిక ధైర్యం పెంపొందు తుందని, క్రీడలు యువతను సానుకూల దిశగా నడిపి స్తాయని ఆయన అన్నారు. రాష్ట్రంలోని ప్రతి యువకుడు క్రీడల్లో భాగస్వామ్యం కావాలని, ప్రభుత్వం క్రీడాభివృద్ధి పట్ల ప్రత్యేక దృష్టి సారిస్తోందని తెలిపారు. అంతకుముందు ఆయన క్రీడాకారుల పరిచయ కార్యక్రమంలో పాల్గొని వారిని ప్రోత్సహించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి మొత్తం 52 జట్లు పాల్గొనడం విశేషం. పోటీలను విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కబడీ అసోసియేషన్ సెక్రటరీ యలమంచలి శ్రీకాంత్ వర్కింగ్ ప్రెసిడెంట్ అర్జున్ రావు, కడప జిల్లా కబడీ అసోసియేషన్ అధ్యక్షులు గురు శేఖర్, సెక్రటరీ వెంకట సుబ్బయ్య, శ్రావణి, సునీల్, కడప స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, కడప పార్లమెంట్ కార్యదర్శి బొజ్జ మైసూరా రెడ్డి, తాళ్ళపల్లి వెంకటేశ్వరరెడ్డి, గంగిరెడ్డి, జ్ఞానేశ్వర్ నాయుడు, ఓబుల్ రెడ్డి, శ్రీనివాసులు వివిధ జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులు, కోచ్‌లు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి

### దత్తాత్రేయ సన్నిధి ఆవరణంలో

## వైభవంగా శని విగ్రహ ప్రతిష్ట

**బద్వేల్ అర్బన్ నవంబర్ 09 ప్రభాతవార్త**



బద్వేల్ పట్టణంలోని తెలుగు గంగ కాలనీ సమీపంలో ఉన్న శ్రీ దత్తాత్రేయ ఆలయ సన్నిధిలో శనివారం అత్యంత భక్తిశ్రద్ధలతో శనీశ్వరుని, కాలభైరవ విగ్రహ కార్యక్రమాన్ని ఆలయ నిర్వాహకులు వద్దిబోయిన యానాద్ రెడ్డి లక్ష్మీనరసమ్మ వారి ఆధ్వర్యంలో వేద పండితులు బ్రహ్మశ్రీ ప్రదీప్ కుమార్ శర్మ ఆలయ అర్చకులు చెరువు శ్రీనివాస్ శర్మ సూర్యోదయ పూర్వము పండితులు వేదమంత్రోత్సవాల నడుమ అత్యంత వైభవముగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వాహకుల చేతుల మీదుగా నూతన శనీశ్వరు ని కాలభైరవ విగ్రహాలను భక్తిశ్రద్ధలతో ప్రతిష్టించారు. విగ్రహ ప్రతిష్టకార్యక్రమంలో పాల్గొన్న భక్తులు స్వామివారి ప్రతిష్టా కార్యక్రమాలలో పాల్గొన్న మాట్లాడుతూ కడప జిల్లాలో ప్రపోధముగా సిద్ధవటం పరిసర ప్రాంతాలలో శనీశ్వర దేవాలయం ఒకటే ఉన్నదని అక్కడికి వెళ్లి స్వామివారికి పూజా కార్యక్రమం చేసేందుకు భక్తులు ఇబ్బందులకు గురవుతున్న అనే సంకల్పముతో బద్వేల్ పట్టణానికి చెందిన దత్తాత్రేయ ఆలయ నిర్వాహకులు గుడి సన్నిధి సమీపంలో శ్రీ శనీశ్వరుని విగ్రహము అదేవిధంగా కాలభైరవుని విగ్రహాన్ని ప్రతిష్టించడం చాలా సంతోషకరమని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు యానాదిరెడ్డి మాట్లాడుతూ భక్తులకు శనీశ్వరుని దర్శించుకోవాలంటే సుదూర ప్రాంతాలకు వెళ్లి రావాలంటే భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని సంకల్పముతో తెలుగు గంగ కాలనీలోని శ్రీ దత్తాత్రేయ ఆలయ సన్నిధిలో నూతన విగ్రహ ప్రతిష్టలను ఏర్పాటు చేయడం జరిగినది ఈ కార్యక్రమాలు బ్రహ్మశ్రీ ప్రదీప్ శర్మ ఆలయ అర్చకులు చెరువు శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో గత మూడు రోజులు అత్యంత వైభవముగా భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించి వేద పండితుల నిర్ణయం మేరకు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించామని వారు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని లో పాల్గొన్న భక్తులకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేసిన అనంతరం వారికి అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో నూమస్తు వెంకటేశ్వరరావు ధర్మపత్ని నాగ పార్వతి రూపరాజు శ్రీనివాసరావు ధర్మపత్ని స్వర్ణలత సతీష్ కుమార్ లలితమ్మ ఉమా గాయత్రి ఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## 45 బస్తాల బియ్యం స్వాధీనం



**దువ్వూరు, నవంబర్ 08, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని జిల్లెల్ల గ్రామంలో సివిల్ సప్లై ఎన్ఫోర్స్ మెంట్ అధికారులు దాడులు నిర్వహించి సుమారు 45 బస్తాల బియ్యం స్వాధీనం చేసుకున్నట్లు తెలి పారు. ప్రొద్దుటూరుకు చెందిన సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్ శివ ప్రసాద్, సిబ్బంది మహేంద్ర నాథ్ రెడ్డిలు ఈ దాడుల్లో పా ల్గొన్నారు. జిల్లెల్ల గ్రామంలోని బీసీ కాల నీలో ఉన్న వయోజన విద్యకు సంబంధిం చిన భవనంలో ఈ బియ్యం ఉండగా అం దరూ ఇచ్చిన సమాచారం మేరకు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో సుమారు 45బస్తాల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారని 23 క్వింటాళ్ళు ఉండవచ్చని భావిస్తున్నారు. స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని మైదుకూరు సివిల్ సప్లై గోదాముకు తర లించారు.

## శ్రీవారి ఆలయంలో కార్తీక శోభ...

### వైభవంగా సహస్ర దీపాలంకరణ సేవ, లక్ష దీపోత్సవం

**బద్వేల్ అర్బన్ నవంబర్ 8 ప్రభాతవార్త**



బద్వేల్ మున్సిపాలిటీ పరిధి సిద్ధవటం రోడ్ సుమిత్రానగర్ లో వెలసిన శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో కార్తీకమాసం పురస్కరించుకొని శనివారం ఆలయ పూజారి వీరేశార్యులు ఆధ్వర్యంలో తెల్లవారుజామున స్వామివారికి పంచామృత అభిషేకం కుంకుమ అర్చనతోపాటు పలు రకాల విశేష పూజలను అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ప్రత్యేక ఉభయ దాతలుగా మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్ సతీమణి వసంతలక్ష్మి, మేధా హల్ భార్గవ్,తోపాటు పలువురుఉభయ దారులకు స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ప్రసాదాలను అందజేయడం జరిగింది.

**సహస్ర దీపాలంకరణ సేవ, లక్ష దీపోత్సవం :** సిద్ధవటం రోడ్డు సుమిత్రానగర్‌లో వెలసిన శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో కార్తీకమాసం పురస్కరించుకొని శనివారం సాయంత్రం ఆలయ పూజారి వీరేశ చార్యులు ఆధ్వర్యంలో సహస్ర దీపాలంకరణ సేవ, లక్ష దీపోత్సవం కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించడం జరిగింది, పలువురు మహిళలు భక్తిశ్రద్ధలతో చన్నీటి స్నానాలు ఆచరించి సాంప్రదాయబద్ధంగా ఆలయంలో పలువురు కార్తీక దీపాలు వెలిగించి భక్తిశ్రద్ధలతో తమ భక్తిని చాటుకొని స్వామివారికి కాయ కర్పూరం సమర్పించుకున్నారు, స్వామివారిని దర్శించుకున్న భక్తులకు ఆలయ నిర్వాహకులు వల్లంకొండు వెంకటరమణ కమిటీ సభ్యులు గొడిసిపాటి అంకయ్య, తాతనబోయిన వెంకటసుబ్బయ్య, సిద్దయ్య, పెంచలరెడ్డి, మాదాపూర్ వెంకటరమణ తోపాటు పలువురు కమిటీసభ్యులు భక్తులకు ప్రత్యేక తీర్థప్రసాదాలను అందజేశారు,

**అల్పాహారం ఏర్పాటు :** కార్తీకమాసం పురస్కరించుకొని ఆలయంలో లక్ష దీపోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు ప్రసాద్ దంత వైద్యశాల నిపుణులు డాక్టర్ సత్యప్రసాద్ సతిమని డాక్టర్ హరిత కుటుంబ సభ్యులు సహకారంతో పలువురు భక్తులకు అల్పాహారం ను ఏర్పాటు చేయడం జరిగింది, వారికి ఆలయ కమిటీ సభ్యులు స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువాతో సత్కరించి స్వామివారి ప్రసాదాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు దేవతి లలిత, స్టేట్ ఉపాధ్యక్షురాలు కొండపల్లి దేవి, మాజీ వనిత క్లబ్ అధ్యక్షురాలు చింతకుంట ధనలక్ష్మి, వల్లంకొండు ధనలక్ష్మి, దాక్షాయిని దేవి,





ముచ్చర్ల సుజాత వసంత, సువర్ణ, నాగరత్నమ్మ, బెంగళూరుకు చెందిన సొల్లేటి వెంకటరమణ,పత్తి వెంకట నాగేంద్ర ప్రసాద్, పత్తి నరసింహ, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, భూమిరెడ్డి వెంకటేష్,కొలిశెట్టి నాగరాజ, కె,వి సుబ్బారావు, దర్శి సుబ్బారావు ఆవుల కిషోర్ పబ్బతి సత్యనారాయణ, బండారు సురేష్ బాబు పత్తి హరీష్ పీరయ్య శివ సాయి ఈవెంట్ సాయి తోపాటు పలువురు భక్తులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## పిపిపికి వ్యతిరేకంగా నిరాహార దీక్ష

**పీలేరు నవంబర్ 8 ప్రభాతవార్త:**
ప్రభుత్వ మెడికల్ కాలేజీలను పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పిపిపి) విధానంలో ప్రైవేట్ చేతులకు అప్పగించడం వైద్య విద్యా రంగానికి తీవ్ర నష్టం కలిగిస్తుందని ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పులివెందుల మినీ సెక్రటేరియట్ ముందు 48 గంటల సామూహిక నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షను తి.శీతి రాష్ట్ర కార్యదర్శి ఎస్. నాగార్జున పులమాలలు వేసి ప్రారంభించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు శివకుమార్, తుమ్మల లవకుమార్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య కళాశాలలను 66 సంవత్సరాల పాటు పిపిపి విధానంలో ప్రైవేట్ సంస్థలకు అప్పగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నం. 590 తక్షణమే ఉపసంహరించుకోవాలని. ప్రభుత్వ సొమ్ముతో కట్టిన మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయడం ఏంటని ప్రశ్నించారు. పిపిపి వల్ల పేద, మధ్యతరగతి, బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు వైద్య విద్య అందని ద్రాక్షలా మారుతుంది.” అని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు యువగళం పాదయాత్రలో నారా లోకేష్ ‘గత ప్రభుత్వం తెచ్చిన జీవో నెం.108 రద్దు చేసి ఉచిత వైద్య విద్య అందిస్తాం’ అని హామీ ఇచ్చి ఇప్పుడు అధికారంలోకి వచ్చాక హామీలను విస్మరించారని పిపిపి అంటే ప్రైవేటైజేషన్ కాదని చెప్పడం ప్రజలను మోసం చేస్తు వారిని మసిపూసి మభ్యపెట్టే ప్రయత్నమన్నారు. పిపిపి వల్ల వైద్య విద్య పూర్తి వ్యాపారంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ విధానాన్ని వెంటనే విరమించుకోవాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులను చైతన్యం చేస్తూ ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ దీక్షకు ప్రజా సంఘాల నాయకులు, అంబేద్కర్ వాదులు వైసిపి నాయకులు మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐసా కడప జిల్లా కోకన్వీనర్ దినేష్, కమిటీ సభ్యులు నరేష్, పులివెందుల నగర నాయకులు తాయిర్, మహేంద్ర, నాగేశ్వరి, శ్యామల, జ్యోతి, జోష్ణ, నాగవేని తదితరులు పాల్గొన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

## మల్లికార్జున స్వామి అన్నదాన ట్రస్ట్‌కు దాతల విరాళం



**తంబళ్లపల్లె నవంబర్ 8 ప్రభాతవార్త ః**

తంబళ్లపల్లె మండల శ్రీ మల్లికార్జున స్వామి అన్నదాన ట్రస్ట్‌కు అన్నదాన షెడ్డు నిర్మాణానికి గాలివీడు మండలం ఫకీర్‌రెడ్డిగారిపల్లెకు చెందిన పప్పిరెడ్డి లీలావతమ్మ, మల్‌రెడ్డి, భారతమ్మ (రిటైర్డ్ సిహెచ్‌ఓ) మరియు ఉమామహేశ్వర్ రెడ్డి (ఏ.పీ.జీ.బీ రిటైర్డ్ మేనేజర్)లు రూ 1.75 లక్షలు విరాళంగా అందజేశారు. అన్నదాన షెడ్డు నిర్మాణానికి సహకరించిన దాతలకు అన్నదాన ట్రస్ట్ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

## సవాల్ విసిరే అర్హత శ్రీకాంత్‌రెడ్డికి లేదు



**రాయచోటి నవంబర్ 8 ప్రభాతవార్త**

మంత్రి రాంప్రసాద్‌రెడ్డిని విమర్శించే అర్హత మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డికి లేదని, అబద్ధాల శ్రీకాంత్‌రెడ్డి అనే బిరుదును రాయచోటి ప్రజలు ఇవ్వడం జరిగిందని గాజుల ఖాదర్బాషా పేర్కొన్నారు. శనివారం మంత్రి క్యాంపు కార్యాలయంలో టిడిపి నాయకులతో కలిసి గాజుల ఖాదర్‌బాషా నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతు శ్రీకాంత్‌రెడ్డి పదవిలో ఉన్నప్పుడు మైనార్టీలకు ఎలాంటి సహాయం చేయలేదన్నారు. మంత్రిపై సవాల్ విసరడము ఆయన అవివేకానికి నిదర్శనమన్నారు. ఇకనైనా అభివృద్ధికి సహకరించాలని శ్రీకాంత్‌రెడ్డి కి హితవు పలికారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రోఫా సాంబశివరెడ్డి నాగార్జున రెడ్డి బసిరెడ్డి కొండారెడ్డి రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు

**రామసముద్రం, నవంబర్ 8 ప్రభాతవార్త**



మండలంలోని పెద్దకురప్పల్లి గ్రామ పంచాయతీ, మట్లవారిపల్లి జడ్పీ హై స్కూల్‌లో శనివారం ఎస్సై రమేష్ బాబు ఆధ్వర్యంలో విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై రమేష్ బాబు మాట్లాడుతూ రోడ్డు ప్రయాణంలో ప్రతీ ఒక్కరూ హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరిగా వాడాలని, ట్రాఫిక్ సంకేతాలు, జెబ్రా క్రాసింగ్, స్కూల్ బస్సుల వద్ద రద్దీగా నిలబడకూడదని అత్యవసర పరిస్థితులలో 100/112 కు సమాచారం ఇవ్వాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ నాయుడు,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మన డబ్బులు మన లెక్కలపై అవగాహన




**తొండూరు నవంబర్ 8 ప్రభాతవార్త :**

మండలంలోని సంత కొవ్వూరు గ్రామంలో నిర్వహించిన స్వయం సహాయక సంఘ సభ్యులకు మన డబ్బులు మనలెక్కలు యాప్ గురించి సభ్యులకు అవగాహన కల్పించడమైనది. డ్వాక్రా సంఘంలోని ప్రతి ఒక్కసభ్యురాలు వారి యొక్కపొదుపు మరియుఅప్పులు వివరాలు తెలుసుకోవచ్చన్నారు. రాబోయే కాలంలో ప్రతి ఒక్క సభ్యురాలు తమ యొక్క అప్పు నిలువలు పొదుపు నిలువలు తెలుసుకొని సంఘంలో ఎన్ని కంతులు చెల్లించాము మిగతా కంతులు బాకీ ఎన్ని ఉన్నాయి అనే విషయాలను ఎవరిని అడగకపోయినా తమ వద్ద సమాచారం ఉంటుందని ఎటువంటి అవకతవకలకు తావు లేకుండా ఉంటుందని సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ సమావేశములో సిసి జిలాని బాషా, సిఆర్‌పి అశ్వని, వివో ఏ అనురాధ, ఈనారీలు, సంఘం యొక్క సభ్యులు హాజరు అయ్యారు


## శ్రీ భక్త కనకదాసు జయంతి ఉత్సవాలు



**రాయచోటి నవంబర్ 8 ప్రభాతవార్త**

శ్రీ భక్త కనకదాసు గొప్ప దార్శనికుడు, సేవాస్ఫూర్తి కలిగినవాడని ఆల్ ఇండియా బీసీ సంఘం అధ్యక్షులు రాష్ట్ర కురువ సంఘం అధ్యక్షులు జబ్బల శ్రీనివాసులు అన్నమయ్య జిల్లా కురువ సంఘం అధ్యక్షులు ఈశ్వరయ్య లు పేర్కొన్నారు. శనివారం అజయ్ కళ్యాణ మండపలో కనకదాస జయంతి ఉత్సవాలు సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కనకదాసు గొప్పతనాన్ని కీర్తిస్తూ ప్రసంగించారు. భక్తి మార్గంలో అడుగులు వేసిన ఈ మహానుభావుడు సమాజాన్ని ఆధ్యాత్మికంగా ఎలా ఉద్ధరించారో గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో లైన్ నాగేశ్వరరావు, అడ్వకేట్ రవిశంకర్, మురళి, రెడ్డన్న, చంద్రమోహన, నాగేంద్ర, శివకుమార్ అన్ని మండలాల అధ్యక్షులు కార్యదర్శులు కురవ సంఘం నాయకులు కురుబలు తదితరులు పాల్గొన్నారు.

## వడ్డెరల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా



**కడప కార్పొరేషన్, నవంబర్ 8 ప్రభాతవార్త:**

వడ్డెర సమస్యలను పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేస్తానని సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. శనివారం కడప నగరం బీసీ భవన్ లో గౌరవ అధ్యక్షులు బత్తల లింగమూర్తి, జానకిరామ్ వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తల శీను, కార్పొరేషన్ డైరెక్టర్ గండికోట వెంకటసుబ్బయ్య సారథ్యంలో నగర అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సుబ్రమణ్యం మాట్లాడుతూ నగర అధ్యక్షులు ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. వడ్డెర సమస్యలు పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రాయచోటి రామకృష్ణ బట్టల వెంకటేష్ బట్టల రమణ గంప శివ బండారు మల్లికార్జున పాల్గొన్నారు.

## కారు బైకు డీ ఒకరికి గాయాలు

**చిట్వేలి, నవంబర్ 8, ప్రభాతవార్త:**

కారు బైకు ఢీకొన్న సంఘటనలో వ్యక్తికి కాలు పాదం గాయం అయినట్లు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారని ఏఎస్ఐ వెంగయ్య తెలిపారు. బంధువుల ఫిర్యాదు మేరకు శనివారం రాపూరు రాజంపేట ప్రధాన రహదారి మిట్టపల్లి గ్రామం వద్ద జడ్డా శివయ్య మోటర్ బైక్ మీద చిట్వేలికి వస్తూ ఉండగా, కడప టౌనుకు చెందిన కారుతో రాజంపేటకు వెళుతూ బైకును ఢీకొనడంతో శివయ్యకు గాయాలయ్యాయి. శివయ్య తండ్రి భాస్కర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ వెంగయ్య తెలిపారు.

## సొంత నిధులతో డ్రైనేజీ పనులు

**లక్కిరెడ్డిపల్లి నవంబర్ 08 ప్రభాతవార్త**



మండల కేంద్రంలో చాలాకాలంగా వర్షపు ప్రభావం వల్ల డ్రైనేజీలో మట్టి ఉండడంతో, చెత్త చెదారం, నీరు పోకుండా ఆగిపోవడం దుర్వాసన వెదజల్లడంతో స్థానిక మహిళలు మార్కెట్ యార్డ్ చైర్మన్ షఫీ నాయక్ కు తెలియజేయగా స్పందించి సొంత నిధులతో జెసిబి ద్వారా డ్రైనేజీ కాలవను శుభ్రం చేశారు. చంద్రబాబు అంటే విజన్ ఉన్న నాయకుడు అని అందరూ అతని బాటలో నడవాలని ప్రతి ఒక్కరూ శుభ్రంగా ఉండాలని, లేదంటే వ్యాధులతో ఇబ్బంది పడతారని చైర్మన్ కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి శ్రీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు

**లక్కిరెడ్డిపల్లి నవంబర్ 08 ప్రభాతవార్త**

ఈనెల తొమ్మిదో తేదీ నుంచి మండలంలోని కుర్నూతల గ్రామపంచాయతీ లో శ్రీశ్రీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు పూజతో మొదలై ఆదివారం గణపతి పూజతో మొదలై ధ్వజారోహణం అగ్ని ప్రతిష్ట పూజ అలంకరణ ఉత్సవ విగ్రహాల అలంకరణ పదో తేదీన పూజ నవగ్రహ ఆరాధన పూజ వేద పారాయణం మహా మంగళ హారతి తీర్థప్రసాదాలు 11వ తేదీన లక్ష్మీనారాయణ సుదర్శన నవగ్రహ హోమంలో పుష్పయాగం ఊంజల సేవ సేవ 12వ తేదీన పురుష సూక్తి మూలమంత్ర నవగ్రహ శ్రీమహావిష్ణువు సహస్రనామ చివరి రోజు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామివారి కల్యాణోత్సవం నిర్వహించబడునని ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

## భక్త కనకదాస చూపిన బాటలో నడుద్దాం



**రాయచోటి, నవంబర్ 08: ప్రభాతవార్త**

భక్త కనకదాస చూపిన బాటలో నడుద్దామని కురబ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ వల్లిగట్ల వెంకటరమణ, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి నాగేంద్ర రాజు పేర్కొన్నారు. శనివారం భక్త కనకదాస జయంతి సందర్భంగా రాయచోటి కలెక్టరేట్లో కురబ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ వల్లిగట్ల వెంకటరమణ, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి నాగేంద్ర రాజు వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు భక్త కనకదాస చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భక్త కనకదాస, తన రచనల ద్వారా సమ సమాజ నిర్మాణానికి దోహదం చేశారన్నారు. ఆయన చూపిన బాటలో మనమందరం నడవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి నాగేంద్ర రాజు, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి దామోదర్ రెడ్డి బీసీ వసతి గృహ సంక్షేమ అధికారుల సంఘం అధ్యక్షులు మనోహర్‌రెడ్డి, కురుబ సంఘ నాయకులు రఘునాథ్ జబ్బల శ్రీనివాస్ ఈశ్వరయ్య , అడ్వకేట్ రవి శంకర్ కే నాగేంద్ర రమణ తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ఆధ్వర్యంలో కొనసాగుతున్న అన్నదానం



**ప్రొద్దుటూరు నవంబర్ 8 ప్రభాతవార్త**

ప్రొద్దుటూరు టిడిపి బీసీ నాయకులు మరియు టిడిపి పట్టణ అధ్యక్షులు చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం, పౌర్ణమి రోజున అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. అందులో భాగంగా శనివారం స్థానిక కొర్రపాడు రోడ్డులోని పాత బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సుమారు వెయ్యి మందికి భోజనం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో చల్లా రవిశంకర్ యాదవ్ దుగ్గిరెడ్డి రఘునాథరెడ్డి ప్రసాద్ బండి శివ జయచంద్ర విశ్వనాథరెడ్డి పాల్గొన్నారు.

## కూటమి పాలనలో సంక్షేమానికి పెద్దపీట



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

**మదనపల్లె, నవంబర్ 8 ప్రభాతవార్త :**

కూటమి ప్రభుత్వ పాలనలో అభివృద్ధితో పాటు సంక్షేమానికి పెద్దపీట వేశారని కోళ్ళబైలు గ్రామ పంచాయితీ టిడిపి నాయకులు రాటకొండ శ్రీనివాసులు, బి.శేఖర్, జీవి.నాయుడు, రెడ్డిశేఖర్‌లు తెలిపారు. శనివారం టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ కోళ్ళబైలు గ్రామ పంచాయితీలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి పనులు జరిగాయన్నారు. ఇప్పటి వరకు గ్రామంలో రూ.4.5కోట్లతో 39రోడ్లు వేయడం జరిగిందన్నారు. గత వైసిపి ఐదేళ్ళ పాలనలో గ్రామంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. ఎమ్మెల్యే షాజహాన్‌బాషా ఆధ్వర్యంలో కోళ్ళబైలు గ్రామ పంచాయితీ ఆదర్శవంతంగా అభివృద్ధి చెందుతుందన్నారు. అభివృద్ధి గురించి వైసిపి నాయకులు విమర్శించేటప్పుడు తెలుసుకొని మాట్లాడాలన్నారు. గత ప్రభుత్వంలో రోడ్లు లేకి వరినాట్లు నాటిన సంగతి మరిచిపోయారంటూ ఏద్దేవా చేశారు. వైసిపి హయాంలోనే గ్రామంలో అనేక భూకబ్జాలు జరిగాయాన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోహన్‌రెడ్డి, రమేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మదనపల్లె జిల్లాతో నెరవేరనున్న చిరకాల వాంఛ

### జనసేన రాయలసీమ కోకన్వీనర్ రాందాస్‌చౌదరి

**మదనపల్లె, నవంబర్ 8 ప్రభాతవార్త :**

మదనపల్లెను జిల్లా కేంద్రంగా ప్రకటించనుండడంతో ఈ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ నెరవేరనున్నట్లు జనసేన పార్టీ రాయలసీమ కోకన్వీనర్ గంగారపు రాందాస్‌చౌదరి, ఏఎంసి ఛైర్మెన్ జంగాల శివరామ్‌లు తెలిపారు. శనివారం మార్కెట్‌యార్డులో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మదనపల్లె ప్రజల న్యాయపరమైన డిమాండ్‌కు అనుగుణంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌లను మదనపల్లె ప్రజల కోరికను నెరవేర్చారన్నారు. గతంలో వైకాపా నాయకులు రాజకీయ స్వార్థం కోసం మదనపల్లెకు అన్ని విధాల అన్యాయం చేశారన్నారు. గత వైసిపి ప్రభుత్వ పాలనలో జనసేన, టిడిపి, బిజెపి నాయకులు, ఇతర పార్టీ నాయకులతో కలసి జిల్లాకోసం ఉద్యమాలు, ధర్నాలు చేస్తుంటే కనీసం అప్పటి నాయకులు పిలిపించి మాట్లాడిన దాఖలాలు లేవన్నారు. మదనపల్లె జిల్లాను స్వాగతించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర చేనేత ప్రదాన కార్యదర్శి అడప సురేంద్ర, బిజెపి నాయకులు వర్మా, జిల్లా జాయింట్ సెక్రటరీ సనావుల్లా, గడ్డం లక్ష్మీపతి, బర్నేపల్లి రవికుమార్, జనసేన నాయకులు కళ్యాణ్, జగదీష్‌బాబు, బండి మనోహర్, ప్రదీప్, జనార్ధన్‌రెడ్డి, మోహన్, అర్జున్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

## ఆదిత్య కళాశాలలో జర్నల్స్‌పై అవగాహన సదస్సు

**మదనపల్లె, నవంబర్ 8 ప్రభాతవార్త :**



ముఖ్య అతిధిని సన్మానిస్తున్న దృశ్యం

పట్టణ సమీపంలోని పుంగనూరు రోడ్డులో ఉన్న ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం జెనరేటీవ్ ఏఐ టూల్స్ సహకారంతో పరిశోదన జర్నల్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా అనంతలక్ష్మి ఇన్‌స్టూట్‌ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ అనంతపురం ఆర్‌అండ్‌డీన్ డాక్టర్ మురళీధర్ కూర్ణి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జనరేటీవ్ ఏఐ టూల్స్ చాట్ జీపీటి, జెమినీ, కో పైలెట్ తదితర వాటిని వాడకం వల్ల పరిశోదన ప్రచురణలలో తలెత్తే నైతిక సవాళ్ళు మూలధార ప్రామాణికత, నైతిక ప్రచురణ, ప్రాముఖ్యత వంటి అంశాలను అధ్యాపకులతో విశ్లేషించారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి మాట్లాడుతూ ఏఐ టూల్స్ వల్ల ప్రచురణ సులభతరమైన పరిశోధకులు వాటిపై పూర్తిగా ఆధారపడకూడదన్నారు. నిజమైన పరిశోధన, సామర్థ్యం, స్వతంత్ర ఆలోచన, నైతిక దృక్పదంపై ఆధారపడాలన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఆర్.రామ్మోహన్‌రెడ్డి, అధ్యక్షులు నాగమల్లారెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ రాముడు, కన్వీనర్ గంగాధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ వర్కర్స్ జిల్లా అధ్యక్షులుగా శ్రీలక్ష్మి

**మదనపల్లె, నవంబర్ 8 ప్రభాతవార్త :**




ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు

రాష్ట్ర అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అన్నమయ్య జిల్లా కమిటీ సభ్యుల ఎన్నిక శనివారం ఏకగ్రీవంగా జరిగింది. మదనపల్లెలో జరుగుతన్న మహాసభలు సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకొన్నారు. జిల్లా అధ్యక్షులుగా ఎస్.శ్రీలక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా పి.రాజేశ్వరి, కోశాధికారిగా ఎన్.గౌరిలను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. వీరితో పాటు 33మందితో జిల్లా కమిటి ఏర్పాటు చేశారు. 13మంది ఆఫీస్ బేరర్ల ఎన్నిక జరిగింది. ఈ మహాసభలకు పరిశీలకులుగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బరావమ్మ, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజులు, జిల్లా ఉపాధ్యక్షులు పి.శ్రీనివాసులు, జిల్లా కోశాధికారి హరిశర్మ తదితరులు పాల్గొన్నారు.

## తిరువెంగలప్ప చెరువునీరు మళ్ళింపు



జెసిబితో నీటిని మళ్ళిస్తున్న దృశ్యం

**కురబలకోట, నవంబర్ 8 ప్రభాతవార్త :**


కురబలకోట మండలం రాయచోటి-అంగళ్ళు హైవేరోడ్డుపైకి తిరువెంగలప్ప చెరువునీరు రాకుండా అధికారులు శనివారం మళ్ళించారు. కనసానివారిపల్లె నుంచి నాయినివారిపల్లె వరకు రోడ్డుపనులు చేపట్టారు. ఇందులో భాగంగా తిరువెంగలప్ప చెరువు మొరవపై రోడ్డు వేయడంతో ఇటీవల కురిసిన వర్షానికి మొలకావారిపల్లె చెరువు నిండడంతో ఆ నీరు పారి ఈ చెరువుకు చేరాయి. ఇది నిండడంతో ఈ నీరు హైవే రోడ్డుపై వచ్చే ఆస్కారం ఉండడంతో గ్రామస్థులు అధికారుల దృష్టికి తెచ్చారు. కురబలకోట ఎంపిడిఓ గంగయ్య, ముదివేడు ఎస్ఐ మధు రామచంద్రుడు, విఆర్ఓ, ఇరిగేషన్ ఏఈ ఆ నీటిని రోడ్డుపైకి రానివ్వకుండా మళ్ళించారు.

## సవాల్‌గా మారుతున్న సైబర్ మోసాలు, చోరీలు

**కలికిరి, నవంబరు 8, ప్రభాతవార్త:**

కలికిరి పోలీసులకు సైబర్ మోసాలు అదే విధంగా మండలంలో జరుగుతున్న చోరీలు సవాల్‌గా మారుతున్నాయి. బంగారం ఇప్పిస్తామంటూ ఫోన్‌లో సైబర్ నేరగాళ్లు నమ్మబలికి వారిని కలికిరికి పిలిపించి వారి వద్ద లక్షలాది రూపాయలు లాక్కొని నకిలీ బంగారు అప్పగించి క్షణాల్లో పారిపోతున్నారు. ఈ తంతు ఇటీవల కలికిరి మండలంలో ఎక్కువగా జరుగుతున్నాయి. గత 20 రోజులకు ముందు ఇలా జరిగినా బాధితుడు బాధితులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడం అది మరవకనే శనివారం మరో సైబర్ మోసం జరిగింది. పశ్చిమగోదావరి జిల్లా సత్యఓలుకు చెందిన వ్యక్తికి బంగారం ఇస్తామని వారికి సైబర్ నేరగాళ్లు ఫోన్‌లో మాట్లాడారు. ఇటీవల అతను బెంగళూరుకు పిలిపించి అక్కడ అసలైన బంగారు చూపించారు. మిగతా బంగారు కలికిరిలో ఇస్తామని రూ.3లక్షలు తీసుకొని కలికిరికి రావాలని సైబర్ నేరగాళ్లు చెప్పారు. ఆయన శనవారం కలికిరికి వచ్చి కలకడ రోడ్డు మార్గంలోని బ్రాందీషాపు సమీపానికి రావాలని నేరగాళ్లు తెలిపారు. అతను అక్కడికి వెళ్లగా రూ.3లక్షలు ముగ్గురు వ్యక్తులు తీసుకొని నకిలీ బంగారు ఇచ్చి పరారయ్యారు. దీంతో అయోమయ స్థితిలో కలికిరి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కలికిరి ఏఎస్సై నరసింహులు కలికిరి పోలీసు స్టేషన్‌కు ఇన్‌ఛార్జిగా ఉన్న పీలేరు ఎస్సై వెంకటరమణ ఆదేశాలతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కలికిరి మండలంలో చోరీలు జరుగుతున్నా కేసులు నమోదు చేయడం తప్ప దర్యాప్తు జరిపి దుండగులను పట్టుకొని చోరీ కేసులు చేధించిన దాఖలాలు లేవు. ఇటీవల కలికిరి పీఎస్‌కు కూతవేటు దూరంలో కలకడ రోడ్డులో బ్రాందీ షాపులో రూ.5లక్షలు చోరీ జరిగింది. ఆ చోరీపై కేసు నమోదు చేశారే కానీ ఇంత వరకు నిందితులను అరెస్టు చేసి నగదును రికవరీచేసిన దాఖలాలులేవు. వాహనదారులకు జరిమానాలు విధించడం తప్ప మిగతా కేసులపై శ్రద్ధ చూపడం లేదన్న ఆరోపణలున్నాయి. ఇకనైనా జిల్లా స్థాయి అధికారులు మండల, గ్రామాల్లో గస్తీలు ముమ్మరం చేసి చోరీలు, సైబర్ నేరాల బారిన ప్రజలు పడకుండా చర్యలు తీసుకోవాల్సి ఉంది.

## సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ



**పెండ్లిమర్రి, నవంబరు 8, ప్రభాతవార్త:**

తెదేపా సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ప్రమాదవశాత్తు మృతి చెందిన కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే కృష్ణచైతన్యరెడ్డి సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెదేపా ప్రవేశపెట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమం విశిష్టతను వివరించారు. శనివారం పెండ్లిమర్రి మండలం కొత్తగిరిపల్లె గ్రామానికి చెందిన పేర్ల చిన్న మల్లారెడ్డి ప్రమాదంలో మృతి చెందాడు. ఆయన భార్య నారాయణమ్మ మరియు మొయిళ్లకాల్వ పంచాయతీ ఎస్.రామాపురం గ్రామానికి చెందిన తొండూరు బాదుల్లా మృతి చెందాడు. ఆయన భార్య ఫాతిమాకు ఎమ్మెల్యే చేతుల మీదుగా సీఎం సహాయ నిధి చెక్కులు ఒక్కొక్కరికి రూ.5లక్షలు చొప్పున అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కమిటీ అధ్యక్షుడు గంగిరెడ్డి, అన్నమయ్య, నాగభూషణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆరుగురు పేకాట రాయుళ్లు అరెస్ట్

**నిమ్మనపల్లి నవంబర్ 7 ప్రభాతవార్త**

నిమ్మనపల్లి మండలం లోని కొండయ్య గారిపల్లి పంచాయతీలో పేకాట ఆడుతున్న 6గురుని అరెస్ట్ చేసినట్లు నిమ్మనపల్లి ఎస్సై తెలిపారు. పేకాట ఆడుతున్న స్థావరాలపై పోలీసులు దాడులు చేసి పేకాట ఆడుతున్న 6మందిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి 2620 రూపాయలు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. 6మంది పై కేసు నమోదు చేసినట్టు ఎస్సై తెలిపారు.

## ఎస్వీయూ అంతర్ యూనివర్సిటీ క్రీడా పోటీలు

**మదనపల్లె క్రైమ్, నవంబర్ 7 ప్రభాతవార్త.**



ఎస్వీ యూనివర్సిటీ ఆధ్వర్యంలో జరిగిన అంతర్ యూనివర్సిటీ క్రీడాపోటీలు అత్యంత పోటా పోటీగా జరిగాయి. శనివారం మదనపల్లి పట్టణంలోని శ్రీ జ్ఞానాంబిక డిగ్రీ కళాశాలలో పోటీలు జరిగాయి. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ ఆర్ గురు ప్రసాద్ మాట్లాడుతూ ఎస్వీ యూనివర్సిటీ ఫిజికల్ డైరెక్టర్ శివశంకర్ రెడ్డి పర్యవేక్షణలో ఈ క్రీడలు విజయవంతంగా నిర్వహించబడ్డాయన్నారు. వివిధ క్రీడా విభాగాల్లో విజేతలు మరియు రన్నర్‌ల వివరాలు ఇలా ఉన్నాయి. చెస్ ఎన్ఎస్ బాలాజీ (ఎస్‌జిఎస్ ఆర్ట్స్ కాలేజీ) విజయం సాధించగా, ఓంకార్ (ఎస్‌విఆర్ట్స్ కాలేజ్) రన్నర్‌గా నిలిచాడు. షటిల్ బ్యాడ్మింటన్ సింగిల్స్ విభాగంలో ఎస్వీయూ ఇంజనీరింగ్ కళాశాల జట్టు విన్నర్ కాగా, శ్రీనివాస డిగ్రీ కళాశాల జట్టు రన్నర్‌గా నిలిచింది. డబుల్స్ విభాగంలో ఎస్వీయూ ఇంజనీరింగ్ కళాశాల జట్టు విన్నర్ కాగా, ఎస్‌జిఎస్‌ఆర్ట్స్ కళాశాల జట్టు రన్నర్‌గా నిలిచింది. టెన్నిస్+ సింగిల్స్ విభాగం లో సీకాం డిగ్రీ కళాశాల జట్టు విన్నర్ కాగా, ఎస్వీ యూనివర్సిటీ కళాశాల జట్టు రన్నర్‌గా నిలిచింది. డబుల్స్ విభాగంలో శ్రీకాంత్ డిగ్రీ కళాశాల జట్టు విన్నర్ కాగా, శ్రీ జ్ఞానాంబిక డిగ్రీ కళాశాల జట్టు రన్నర్‌గా నిలిచింది. టేబుల్ టెన్నిస్ సింగిల్స్ విభాగం లో శ్రీకాంత్ కాలేజ్ జట్టు విన్నర్ కాగా, ఎస్వీ యూనివర్సిటీ కళాశాల జట్టు రన్నర్ గా నిలిచింది. టేబుల్ టెన్నిస్ డబుల్స్ విభాగంలో శ్రీకాంత్ కళాశాల జట్టు విన్నర్ కాగా, ఎస్వీ యూనివర్సిటీ కళాశాల జట్టు రన్నర్‌గా నిలిచింది. కళాశాల స్పోర్ట్స్ బోర్డ్ సభ్యుడు జీపీ రాజు, కళాశాల పీడీలు శరత్ నాయక్, జగదీష్ లు క్రీడలను పర్యవేక్షించారు. విజయం సాధించిన విద్యార్థులను కరస్పాండెంట్ గురు ప్రసాద్, ప్రిన్సిపాల్ రమాదేవి ప్రత్యేకంగా అభినందించారు.

## రీ సర్వే నిష్పక్షపాతంగా చేయాలి

**కలికిరి, నవంబరు 8, ప్రభాతవార్త:**



మండలంలోని మర్రికుంటపల్లె పంచాయతీలో భూములకు సంబంధించి జరుగుతున్న రీ సర్వే రెవెన్యూ సిబ్బంది, సర్వేయర్లు నిష్పక్షపాతంగా చేయాలని మండల తహసీల్దార్ హరికుమార్ అధికారులను ఆదేశించారు. మర్రికుంటపల్లె పంచాయతీలో గత నెల అక్టోబరు 3 నుంచి రీ సర్వే జరుగుతోంది. పంచాయతీలో రైతులకు, ప్రభుత్వ భూములు కలిపి 5080 ఎకరాలు భూమి ఉంది. ఆ భూమిని రీ సర్వే నిర్వహించేందుకు 18 ఖండాలుగా విభజించి ఆరు సర్వే బృందాలను తహసీల్దారు నియమించడం జరిగింది. ఈ సర్వే డిప్యూటీ తహసీల్దార్, కలికిరి మండల సర్వేయర్ రెడ్డప్ప పర్యవేక్షణలో రీ సర్వే నిర్వహిస్తున్నారు. ఇప్పటికి పంచాయతీలో 2వేల ఎకరాల భూమిని సర్వే బృందాలు రైతుల సమక్షంలో రీ సర్వే నిర్వహించారు. ఈ సర్వేని తహసీల్దార్ హరికుమార్ తనిఖీ చేస్తూ వారి సలహాలు తీసుకోవడంతో సర్వే ముమ్మరంగా జరుగుతోంది. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ రీ సర్వేలో ఎక్కడా కాని రైతులకు అన్యాయం జరగకూడదన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో సురేష్‌కుమార్‌రెడ్డి, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు మేడికుర్తిలో రోడ్డుకు మోక్షం

- 'వార్తా ప్రభావం'

**కలికిరి, నవంబరు 8, ప్రభాతవార్త:**



మండలంలోని మేడికుర్తి పంచాయతీలో ఎట్టకేలకు అధికారులు స్పందించి గుంతలు పడిన రోడ్డుకు మరమ్మతులు చేయించారు. మెయిన్ రోడ్డు నుంచి ప్రభుత్వ పాఠశాలకు వెళ్లే రోడ్డు గుంతలమయమై ఇటీవల కురిసిన వర్షాలకు వర్షపు నీరు, మురుగునీరు చేరి రాకపోకలకు అదే విధంగా పాఠశాలలకు వెళ్లే విద్యార్థులకు ఇబ్బందిగా ఉండేది. ఈ విషయం ఇటీవల వార్త మినీలో ఈ రోడ్డు సొగసు చూడతరమా అనే శీర్షికన ప్రచురితమైంది. స్పందించిన స్థానిక సర్పంచ్ నాగవేణి, పంచాయతీ కార్యదర్శి సతీష్‌లు స్పందించి ఇంజినీరింగ్ శాఖాధికారుల పర్యవేక్షణలో గుంతలకు మరమ్మతులు చేయడంతో సమస్య పరిష్కారం అయ్యింది. దీంతో ప్రజలు, విద్యార్థులు సంతృప్తి వ్యక్తం చేశారు.

## సీఎం సహాయ నిధి పంపిణీ

**కలికిరి, నవంబరు 8, ప్రభాతవార్త:**



పీలేరు నియోజకవర్గం లోని మండలాలలో ప్రమాదాలు జరిగి గాయపడి అదే విధంగా అనారోగ్యం తో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న 56 మందికి రూ.49 లక్షలు సీఎం సహాయ నిధి చెక్కులను శనివారం పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి నగిరిపల్లిలో లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం సహాయ నిధి చెక్కులు బాధితులకు అండగా నిలుస్తున్నాయన్నారు. బాధితులను ఆదుకోవడమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో పీలేరు మార్కెట్ యార్డు ఛైర్మన్ రామ్మూర్తి, టీడీపీ నాయకులు సురేష్‌కుమార్‌రెడ్డి, వాటర్‌షెడ్ రవి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైయస్సార్సీపి స్టూడెంట్ వింగ్ అధ్యక్షుడిగా బాలకృష్ణారెడ్డి

**బ్రహ్మంగారిమఠం నవంబర్ 08 ప్రభాతవార్త**



మండల కేంద్రంలోని కొత్త బస్వాపురంకు చెందిన భూమిరెడ్డి బాలకృష్ణారెడ్డిని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మైదుకూరు స్టూడెంట్ వింగ్ అధ్యక్షుడిగా నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ విజయవాడ తాడేపల్లిలో వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా, అసెంబ్లీ నియోజకవర్గాల స్టూడెంట్ వింగ్ అధ్యక్షులతో గురువారం వైయస్ జగన్ సమావేశం లో మైదుకూరు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్టూడెంట్ వింగ్ అధ్యక్షుడిగా భూమిరెడ్డి బాలకృష్ణ రెడ్డి నియమించినట్లు తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి, కడప ఎంపి అవినాష్‌రెడ్డి, మైదుకూరు మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి, వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**పీలేరు నవంబర్ 8 ప్రభాతవార్త:**

వాల్మీకిపురం మండలం గండబోయనపల్లి గ్రామానికి చెందిన ఎం. మంజులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును నగిరిపల్లి లో శనివారం ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పంపిణీ చేశారు. గుండె సంబంధిత వ్యాధితో శస్త్ర చికిత్స చేసుకుని ఆర్థిక సహాయం కోసం సీఎం రిలీఫ్‌ఫండ్‌కు ఆమె ధరఖాస్తు చేసుకున్నారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కంభం నిరంజన్ రెడ్డి, ఎమ్మెల్యే చొరవతో సీఎం రిలీఫ్ మంజూరైంది. ఈ సందర్భంగా మంజుల మాట్లాడుతూ ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పేదల పాలిట ఆపద్బాంధవుడన్నారు. ఆర్థిక సహాయానికి చొరవ చూపించిన కంభం నిరంజన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు ఆర్థిక స్తోమత లేని పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరం లాంటిదని అన్నారు. ఈ కార్యక్రమంలో పులి సత్యనారాయణ రెడ్డి, అమరనాథరెడ్డి, సుధాకర్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, దొరబాబు రెడ్డి, శ్రీనాథ రెడ్డి, శేఖర్, అబ్దుల్ సాహెబ్, వలి సాహెబ్, ఖాసిం సాహెబ్, ముబారక్, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి

## అన్నమాచార్య అధ్యాపకునికి బీష్మ ఎక్సలెన్స్ అవార్డ్




డాక్టర్ సుబ్బారావు అభినందిస్తున్న ఛాన్సలర్ గంగిరెడ్డి

**రాజంపేట, నవంబర్8 ప్రభాతవార్త**

అన్నమాచార్య యూనివర్సిటీ, రాజంపేటకు చెందిన కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగం డీన్ హెడ్ డా. ఎం. సుబ్బారావుకి ప్రతిష్ఠాత్మకమైన "బీష్మ ఎక్సలెన్స్ అవార్డ్ – 2025" పురస్కారం లభించింది. ఈ అవార్డు ఆయన విద్యా రంగంలో చూపిన అంకితభావం, పరిశోధనలో చేసిన విశిష్ట కృషి, విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచనలను ప్రోత్సహించడంలో అందించిన అపూర్వ సేవలకు గాను ప్రదానం చేశారు. ఈ అవార్డులను డా. బుద్ధ చంద్రశేఖర, ప్రధాన సమన్వయ అధికారి ఏఐసీటీఈ విద్యాశాఖ, భారత ప్రభుత్వం ప్రదానం చేశారు. ఈ సందర్భంలో ప్రొఫెసర్ చెకూరి శివరామకృష్ణ ప్రసాద్, వైస్ ఛాన్సలర్, జెఎన్‌టీయూకే కాకినాడ, డి. గణేశ్, సీఈఓ, బ్రెయిన్ ఓ విజన్ సొల్యూషన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ పాల్గొని అవార్డులు అందజేశారు. ఈ ఘనమైన వేడుక టిహబ్, హైదరాబాద్ లో జరిగింది. ఈ వేడుకలో 20 రాష్ట్రాల నుండి 250 మందికి పైగా విద్యావేత్తలు, సంస్థాధిపతులు , విద్యార్థి నాయకులు పాల్గొన్నారు. వివిధ విభాగాల్లో విశిష్ట ప్రతిభ కనబరిచిన వారికి భారత్ ఎడ్యుకేషన్ ప్రైడ్ అవార్డులు కూడా ప్రదానం చేశారు. ఈ సందర్భంలో అన్నమాచార్య యూనివర్సిటీ ఛాన్సలర్ డా. సి. గంగిరెడ్డి, వైస్ ఛాన్సలర్ డా. ఈ. సాయిబాబా రెడ్డి, ఏఐటీఎస్ ప్రిన్సిపాల్ డా. ఎస్. ఎం. వి. నారాయణ డా. ఎం. సుబ్బారావుని శనివారం అభినందిస్తూ, ఆయన సాధన సంస్థకు గర్వకారణమని పేర్కొన్నారు. డా. ఎం. సుబ్బారావు ఈ విజయం అన్నమాచార్య యూనివర్సిటీకి మరొక మైలురాయిగా నిలిచిందని యూనివర్సిటీ వర్గాలు పేర్కొన్నాయి.

## యాచకులకు దుప్పట్ల పంపిణీ



**నందలూరు, నవంబర్ 8 ప్రభాతవార్త**

నందలూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్పెషల్ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్లు మన్నెం రామమోహన్, జీవి సుబ్బరాజు సహకారంతో నందలూరులోని శ్రీ సౌమ్యనాథ స్వామి ఆలయ ప్రాంగణంలో శనివారం అనాథ యాచకులకు దుప్పట్లు పంపిణీ చేశారు. శీతాకాల చలి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని, అనాథలు, వృద్ధులకు రక్షణగా ఉండాలనే సంకల్పంతో ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టామని ఎస్ఐ మన్నెం రామమోహన్ అన్నారు. పేదలకు సేవ చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు కుర్రా మణి యాదవ్, ఉప్పు శెట్టి సుధీర్, మోడపోతుల రాము, గురు ప్రసాద్, గంధం గంగాధర్, గండికోట కృష్ణ, తీగలకుంట వెంకటేష్, గుండు సురేష్, కొర్లకుంట సుబ్బరామయ్య తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీపాలెం చెరువులో ప్రవహిస్తున్న గంగకు పూజలు

**బద్వేలు, నవంబర్ 8, ప్రభాతవార్త**

మెంథా తుఫాన్ ప్రభావం కారణంగా బద్వేల్ సమీపంలోని లక్ష్మీపాలెం వద్ద 1.5 టీఎంసీల సామర్థ్యం గల పెద్ద చెరువుకు బ్రహ్మసాగర్ ద్వారా నీరు చేరడంతో చెరువు నిండుకుండలా మారింది. దీంతో శనివారం బద్వేల్ టీడీపీ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, నియోజకవర్గ సమన్వయకర్త రితీష్ రెడ్డిలు నీటి సంఘ ఆయకట్టు ఛైర్మన్లతో కలిసి ప్రత్యేక పూజలు చేసి జల హారతి ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ గత వైసిపి హయాంలో నీరు లేక రైతులు అనేక అగచాట్లు పడ్డారని ప్రస్తుత కుటుంబంలో బాగా వానలు వచ్చే నీరు పుష్కలంగా ఉండడంతో అటు రైతులు ఇటు ప్రజలలోను ఆనందం వెల్లివిరిస్తోందన్నారు. ఈ నీటిని వినియోగించుకుని అన్నదాతలు మంచి అన్నదాతల పంటలు వేసి మంచి దిగుబడి సాధించాలని వారు ఆకాంక్షించారు. చెరువు అలుగు పారడంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు.

## చదువుల్లో రాణించి ఉన్నతస్థాయికీ ఎదగాలి

### కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం పర్యవేక్షణ




**వేంపల్లి:నవంబర్ 08:(ప్రభాత వార్త)**

విద్యార్థినిలు చదువుల్లో రానించి ఉన్నతస్థాయికీ ఎదగాలని జనసేన సీనియర్ నేత డా.దాసరి రవిశంకర్ ఆకాంక్షించారు. శనివారం చక్రాయపేటలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా విద్యాలయ తాత్కాలిక ఇంఛార్జీ అమృతతో కలిసి సమస్యలు, సౌకర్యాలు, మౌలిక వసతులు తదితర అంశాలపై ఆరాతీసారు. ఈ విద్యాలయంలో దాదాపు 250 మంది విద్యార్థినిలు చదువుతున్నారని, కంప్యూటర్ ఆపరేటర్, అకౌంటెంట్, ఏఎన్ఎం పోస్టులు ఖాళీగా ఉన్నాయని విద్యాలయ ఇంఛార్జీ తెలిపారు. అలాగే ఆర్ఓ వాటర్ ఒక్కటే ఉందని, ఇది విద్యార్థులకు సరిపోవడం లేదని, మరోకటి అవసరం పడుతుందన్నారు. రాత్రి వేళల్లో విద్యుత్ అంతరాయం ఏర్పడినప్పుడు విధ్యార్థుల చదువుకు ఇన్వర్టర్ అవసరమని, విద్యాలయ పరిసరాల్లో విషపుపురుగులు సంచరిస్తున్నాయని, దీంతో సోలార్ బల్బుల ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం దాసరి రవిశంకర్ మాట్లాడుతూ పై సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి వీటి ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. అలాగే విధ్యార్థినిల తల్లిదండ్రులు వస్తే తప్ప బయటకు పంపరాదని, ఈ విషయంపై జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఎలాంటి విషమ సంఘటనలు జరగకుండా విధ్యార్థినిల బద్రతపై పూర్తి దృష్టి పెట్టాలని విజ్ఞప్తి చేశారు. వీరి బద్రత పట్ల నిర్లక్ష్యం వహిస్తే తమ ఉద్యోగాలకు బద్రత ఉండదన్నారు. అంతేకాకుండా విధ్యార్థినిలతో ముఖాముఖిగా మాట్లాడి వీరి విద్యాభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన యువనేత నాగ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వృషభచాళేశ్వర స్వామి ఆలయంలో ప్రకారోత్సవం

**వేంపల్లి:నవంబర్ 08(ప్రభాత వార్త)**

వేంపల్లిలో వెలసిన శ్రీ వృషభాచలేశ్వర స్వామి ఆలయంలో కార్తిక మాసం శనివారంని పురస్కరించుకుని ప్రాకారోస్నవ వైభవంగా జరిగిందని దేవస్థానం చైర్మన్ పీవీ రమణ ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు హరిప్రవీణ్ స్వామి వారికి విశేష పూజలు ప్రకారోస్తవం నిర్వహించారు అనంతరం స్వామి అమ్మవార్లకు అర్చన రథ హారతలు సమర్పించి భక్తులకు తీర్థ ప్రసాదాలు పంచిపెట్టారు ప్రతి శని వారం ప్రకారోస్తవం జెరుగుతుందని భక్తులు అధికసంఖ్యలో పాల్గొని స్వామి సేవలో పాల్గొనాలని చైర్మన్ పీవీ రమణ కోరారు.



## కోటి సంతకాల సేకరణ కార్యక్రమం

**పెనగలూరు నవంబర్ 8 ప్రభాతవార్త**



గ్రామ కమిటీల ద్వారా వైసిపి పార్టీని మరింత బలోపేతం జరుగుతుందని వైసిపి వక్తలు ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు రాజంపేట ఎమ్మెల్యే ఆకయపేట అమర్నాథ్ రెడ్డి ప్రభుత్వ విప్పు మాజీ ఎమ్మెల్యే కొరుముట్ల శ్రీనివాసులు రాజంపేట కడప పార్లమెంటు ఇన్చార్జులు కే సురేష్‌బాబు, దేవనాథ్‌రెడ్డి కొండూరు అజయ్‌రెడ్డి, విజయ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలో మెడికల్ కాలేజీ నిర్మాణాలను కూటమి ప్రభుత్వం ప్రైవేటు వ్యక్తులకు కట్టబెడుతున్న కారణంగా కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా శనివారం సాయంత్రం కొండూరు గ్రామంలో రచ్చబండ, కోటి సంతకాల సేకరణను నిర్వహించారు. పార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి త్వరలో గ్రామస్థాయిలో కమిటీలు ఏర్పాటు చేసి ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపుని ఇచ్చేందుకు కృషి చేస్తున్నారన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి డి చిన్న వెంగల్ రెడ్డి పెనగలూరు పుల్లంపేట రైల్వే కోడూరు మండల కన్వీనర్లు కేత చక్రపాణి ఆర్ ద్వజారెడ్డి ముస్తఫా పెనగలూరు మండలం ఎంపీపీ కొండూరు సౌందర్య కొండూరు గ్రామసర్పంచ్ అంజనమ్మ ఈటిమాపురం మాజీ సర్పంచ్ శంకర్‌రెడ్డి కోడూరు సర్పంచ్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## కువైట్‌లో కార్తీక వనభోజనాలు నిర్వహణ

**సుండుపల్లె, నవంబర్ 08, ప్రభాతవార్త :**



కువైట్ దేశం అబసియా సెంట్రల్ స్కూల్ నందు గల్ఫ్ ముదిరాజ్ సంఘం యన్ఆర్ఐ కువైట్ వారి ఆధ్వర్యంలో వనభోజనాలు నిర్వహించారని ఎన్ఆర్ఐ కంచన. రెడ్డిశేఖర్ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎంతో భక్తి శ్రద్ధలతో డాన్స్ కార్యక్రమాలు సాంస్కృతిక కార్యక్రమాలు అంతే కాకుండా వచ్చిన అతిథులకు సన్మానాలతో పాటు మంచి భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి గల్ఫ్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు కోడి నారాయణ మరియు ఉపాధ్యక్షుడు ఆదినారాయణ వారి కమిటీ సభ్యులు ఆహ్వానం మేరకు పాల్గొన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ముద్దం వెంకటపతి, పరమేష్, డాన్స్ మాస్టర్ వేణు, కుమార్ రాయల్ టీడీపీ పాల ఏకిరి అధ్యక్షుడు శ్రీహరి నాయుడు, టీడీపీ నాయకులు వెంకట్ బుజ్జి,పరిటాల ట్రస్ట్ అధ్యక్షులు నరసింహ తదితర ప్రముఖులు హాజరయ్యారు.

## ప్రొటెక్షన్ వాచర్‌కు ఆర్థిక సహాయం

**సిద్ధవటం నవంబర్ 8 ప్రభాతవార్త**



మండలంలోని చలమారెడ్డి కొట్టాలు గ్రామ సమీపంలో ఎలుగు బంటి దాడికి గురైన ప్రొటెక్షన్ వాచర్‌గా పనిచేసిన గోపాలయ్యకు తక్షణ సాయంగా అటవీశాఖ సిబ్బంది, వారి సన్నిహితులు సేకరించిన రూ. 1.25 లక్షలు మానవతా సహాయంగా డిస్ట్రిక్ట్ ఫారెస్ట్ ఆఫీసర్ వినీత్ కుమార్ మరియు సబ్ డి.ఎఫ్. ఓ స్వామి వివేకానంద చేతుల మీదుగా అందజేశారు. గోపాలయ్య కుటుంబ సభ్యులకు, గ్రామస్తుల మరియు ప్రజా ప్రతినిధుల సమక్షంలో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కడప డిస్టిక్ ఫారెస్ట్ ఆఫీసర్ వినీత్ కుమార్ మాట్లాడుతూ నిషేధిత అడవిలోకి ఎవరు ప్రవేశించరాదని, అడవిలోనికి అనుమతించిన మార్గాలలో ప్రజలు ప్రయాణించేటప్పుడు జంతువుల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కడప రేంజ్ ఆఫీసర్ కె ప్రసాద్, సిద్ధవటం సొసైటీ చైర్మన్ జ్యోతి జగదీశ్వర్ రెడ్డి సిద్ధవటం ఇంచార్జ్ రేంజ్ ఆఫీసర్ కె ఓబులేష్, కడప యూనిట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీపతి ఓబులేష్, ఎఫ్‌బిఒలు మధు, పెంచల్ రెడ్డి, ఆది విశ్వనాథ్ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## గవితిమ్మరాయ స్వామి వారికి ప్రత్యేకపూజలు

**రామసముద్రం నవంబర్ 8ప్రభాతవార్త**



మండలంలోని దిన్నిపల్లె సమీపంలోని కొండపై వెలిసిన గవితిమ్మరాయ స్వామి ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు కులశేఖర్ బట్టర్ ఆధ్వర్యంలో అనిల్ స్వామి స్వామి వారికి ఉదయం ఆలయ శుద్ధిచేసి పలు రకాల పుష్పములతో అలంకరణ చేసి అర్చనలు అభిషేకలు నిర్వహించి భక్తులకు దర్శన బాగ్యం కల్పించి వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. భక్తులు గోవిందా గోవిందా అంటూ నామస్మరణలతో మారి మ్రోగిన గవితిమ్మరాయస్వామి ఆలయం. అలాగే మండల కేంద్రంలోని చెంబకూరు రోడ్డులో ఉన్న శనేశ్వరస్వామి ఆలయం లో స్వామి వారికి అర్చనలు, అభిషేకాలు నిర్వహించిన పూజారి నాగార్జున భక్తులకు స్వామివారిని దర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్‌ను సన్మానించిన నేతలు



**రాజంపేట, నవంబర్8 ప్రభాతవార్త**

రాజంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గన్నే సుబ్బ నరసయ్య నాయుడును రాజంపేట, పుల్లంపేట మండలాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు పలువురు కలిసి సన్మానించారు. ఏఎంసి చైర్మన్గా ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ముమ్మినేని విజయ్ కుమార్ చౌదరి, ఆరె జనార్ధన్ నాయుడు, పిడికిటి సంతోష్ చౌదరి, కావుటూరి జగన్మోహన్ చౌదరి, పసుపులేటి విశ్వనాధ్, మునిరాజు, మలిశెట్టి సుబ్బరాయుడు తదితరులు శాలువాలు కప్పి పూలమాలతో సత్కరించారు.

## నేడు వనభోజన మహోత్సవ కార్యక్రమం

**పోరుమామిళ్ల రూరల్, నవంబర్ 8 ప్రభాతవార్త:**



పోరుమామిళ్ల లోని పోరుమామిళ్ల చెరువు కట్టపై వెలసిన శ్రీ శ్రీ శ్రీ భైరవ స్వామి దేవస్థానము సన్నిధానంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆదివారం వనభోజన మహోత్సవ కార్యక్రమం కలదు. ఈ వనభోజన సందర్భంగా పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ ఆధ్వర్యంలో సుమారు5,000 మందికి భోజనాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. కనుక ఈ వనభోజనానికి పోరుమామిళ్ల, కలసపాడు, బి. కోడూరు, కాశి నాయన మండలాల పరిసర ప్రాంతాల ప్రజలకు మిత్రులకు సహోదరులు తప్పకుండా అందరూ వనభోజనం మహోత్సవానికి రాగలరని హృదయ పూర్వకంగా పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచి యనమల సుధాకర్ ఒక ప్రకటనలో కోరారు. 10 గంటల నుండి శ్రీ శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నుండి శ్రీ శ్రీ శ్రీ భైరవ స్వామి పేరును తలుచుకుంటూ చెరువు కట్ట భైరవ స్వామి దగ్గర వరకు ర్యాలీ కలదని తెలిపారు.

## విజయవంతమైన జిల్లా స్థాయి విద్యార్థుల మాక్ అసెంబ్లీ



**ప్రొద్దుటూరు అర్బన్, నవంబర్ 8, ప్రభాత వార్త**

ప్రొద్దుటూరులోని జార్జ్ కోరోనేషన్ క్లబ్ నందు నిర్వహించిన జిల్లా స్థాయి మాక్ అసెంబ్లీ కార్యక్రమాన్ని జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి షంసుద్దీన్ ప్రారంభించారు. కడపఉప విద్యాశాఖ అధికారి రాజగోపాల్ రెడ్డి, ప్రొద్దుటూరు ఉప విద్యాశాఖ అధికారి మీనాక్షి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ప్రతి నియోజకవర్గము నుండి ఒక విద్యార్థిని ఎంపిక చేయుటకై ఈ పోటీలను నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపికైన విద్యార్థులు ఈనెల 26వ తేదీన అమరావతిలో జరిగే రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమం సందర్భంగా నిర్వహించే స్టూడెంట్ అసెంబ్లీ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రతినిధిగా పాల్గొంటారు. ప్రొద్దుటూరు నియోజకవర్గం నుండి వైవిఎస్ మున్సిపల్ హై స్కూల్ విద్యార్థి ఆసిఫా, పులివెందుల నియోజకవర్గం నుండి పులివెందుల జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థి సలోని, కడప నియోజకవర్గం నుండి గవర్నమెంట్ గర్ల్స్ హై స్కూల్ విద్యార్థిని రాజేశ్వరి, మైదుకూరు నియోజకవర్గం నుండి శెట్టివారిపల్లె జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థిని వీర ఉదయశ్రీ , కమలాపురం నియోజకవర్గ నుండి బాలుర జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థి తేజ నరసింహ, జమ్మలమడుగు నియోజకవర్గం నుండి ఎర్రగుంట్ల బాలుర జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థ్వి సంగీత, బద్వేల్ నియోజకవర్గం నుండి కోడూరు కేజీబీవీబి విద్యార్థి యోగ వర్షిత ఎంపికైనట్లు కార్యక్రమం కోఆర్డినేటర్ రాజగోపాల్ రెడ్డి మరియు జిల్లా నోడల్ అధికారి బత్తిని చిట్టిబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు ఎంఈఓలు శోభారాణి,సావిత్రమ్మ, మైలవరం ఎంఈఓ చిట్టిబాబు, నేతాజీ సోషల్ క్లబ్ కన్వీనర్ భాస్కరరావు, గురుకుమార్, షాబుద్దీన్, వెంకట్ రాజు వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## జల్లిపాటి రవి కి పిహెచ్.డి డాక్టరేట్ ప్రదానం

**కడప, నవంబర్ 8, ప్రభాతవార్త**



తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటి (యస్.వి. యూనివర్సిటి) ఆంగ్ల విభాగం పరిశోధక విద్యార్థి జల్లిపాటి రవికి వర్సిటి డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. "ద ఊవ్ ర ఆఫ్ రాజారావు : యాన్ ఓవర్ వ్యూ" అనే అంశం పై ప్రొఫెసర్ జి. యమ్. సుందర వల్లి, హెడ్ ఆఫ్ ది డిపార్ట్ మెంట్ ఇంగ్లీష్ ఎస్వీ. యూ, మార్గ దర్శ కత్వంలో పరిశోధన గ్రంథాన్ని సమర్పించి నందుకు డాక్టరేట్ ను ప్రదానం చేసినట్లు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ పేర్కొన్నారు.

## వైభవంగా సంకటహర చతుర్థి వేడుక



**పెనగలూరు నవంబర్ 9 ప్రభాతవార్త**

పెనగలూరు మండల కేంద్రంలో కార్తీక మాసంలో పవిత్రమైన సంకటహర చతుర్థి వేడుక పికొత్తపల్లి ఇందుర్లారు గ్రామాలలోని శ్రీ కార్యసిద్ధి వినాయక స్వామి, శ్రీ సిద్ధి వినాయక స్వామి దేవాలయాలలో వైభవంగా జరిగింది. పి కొత్తపల్లిలో వీరపల్లి శివారెడ్డి సుమలత దంపతుల ఆధ్వర్యంలో కార్యసిద్ధి వినాయకునికార్యసిద్ధి వినాయకుని పలు రకాల అభిషేకములు ప్రత్యేక పూల అలంకరణ కార్యక్రమం జరిగింది అనంతరం భక్తులకు తీర్థప్రసాద పంపిణీ కార్యక్రమం జరిగింది అనంతరం పెనగలూరు అరుంధతి వాడ కళాకారులచే కోలాట ప్రదర్శన జరిగింది. ఇందుర్లారులో సిద్ధి వినాయకునికి ప్రత్యేక పూజ కార్యక్రమాల అనంతరం దేవాలయం మాడవీధు లలో సిద్ధి బుద్ధి సమేత సిద్ధి వినాయకుని గ్రామచవం జరిగింది. అనంతరం ఇల్లూరు గ్రామం మహిళా కళాకారులచే బొడ్డు రామకృష్ణయ్య దాసు అధ్యక్షతన కోలాట ప్రదర్శన జరిగింది.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌లో కడప విద్యార్థుల ప్రతిభ




**కడప కార్పొరేషన్ నవంబర్ 8 ప్రభాతవార్త:**

ఈనెల 8వ తేదీ నుండి 9వ తేదీ వరకు శ్రీకాకుళం జిల్లా గోవిందాపురం ఉన్నత పాఠశాలలో జరుగుతున్న 69వ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ స్కూల్ గేమ్స్ నందు కడప జిల్లా విద్యార్థుల ప్రతిభ యు14 బాల బాలికల విభాగంలో ఎస్.కె. జాస్మిన్ ఐజెపీ ఈవెంట్ నందు ద్వితీయ స్థానం, సి హెచ్ రాకేష్. 400 మీటర్ల నందు బంగారు పతకం, 100 మీటర్ల నందు తృతీయ స్థానం. ఎం వైష్ణవి 400 మీటర్ల నందు తృతీయ స్థానం సాధించారు. ఎంపిక ఆయన క్రీడాకారులకు, వారి వెంట వెళ్లిన వ్యాయామ ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, శ్రీకాంత్ రెడ్డి, మంజుల కడప జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి చంద్రావతి అభినందించారు.

## మొక్కల పెంపకం ఎంతో అవసరం

**పీలేరు నవంబర్ 8 ప్రభాతవార్త:**

పర్యావరణ పరిరక్షణకు మొక్కల పెంపకం ఎంతో అవసరమని ప్రధానోపాధ్యాయులు చంద్ర తెలిపారు. కార్తీక వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఎఫ్ఆర్ఓ జయప్రసాద రావు ఆదేశాల మేరకు శనివారం కెవి పల్లి మండలం, నూతనకాలువ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ పర్యావరణ కాలుష్యం కారణంగా అతివృష్టి, అనావృష్టి వంటి విపత్తులు ఎదుర్కొనే ప్రమాదం ఉందని అన్నారు. ఇలాంటి పరిస్థితులు ప్రజల జీవన విధానాలపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయని చెప్పారు. పర్యావరణ పరిరక్షణ పట్ల విద్యార్థుల్లో అవగాహన పెంచుతూ మొక్కల నాటి, వాటిని వాటిని పెంచే కార్యక్రమాలను ప్రోత్సహించాలని, మొక్కలు నాటే అవసరాన్ని సమాజంలోని ప్రతి ఒక్కరికి తెలియజేయాల్సిన బాధ్యత అందరికీ ఉందని భావించాల్సిన అవసరముందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పీలేరు అటవీ శాఖ బీటు అధికారులు జగదీష్, రెడ్డి ఆసియా బి, చంద్రకళ, శ్రీనివాసన్, బేస్ క్యాంప్ వాచర్లు పాల్గొన్నారు.



అటవీ శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటుతున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

## శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పూజాభిషేకాలు

**గోపవరం నవంబర్ 8 ప్రభాతవార్త**



బద్వేలు నియోజకవర్గంలోని గోపవరం మండలం వల్లేరవారిపల్లె గ్రామంలో వెలసిన స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామికి కార్తీక మాసం పూజాభిషేకాలను అంగరంగ వైభవంగా శనివారం నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేయగా భక్తులు దర్శించుకున్నారు. భక్తులు, ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో 15వ చివరి శనివారం సందర్భంగా స్వామివారి ఆలయం నందు సాయంత్రం 6: 00 గంటలకి కోటి దీపోత్సవ కార్యక్రమం నిర్వహిస్తారని, భక్తులందరూ సకుటుంబ సమేతంగా స్వామివారి పూజా కార్యక్రమం, కోటి దీపోత్సవంలో పాల్గొని స్వామివారి సంపూర్ణ ఆశీర్వచనం పొందగలరన్నారు.



## కార్తీక మాసంలో వెంకటేశ్వస్వామికి ప్రత్యేక పూజలు

**సుండుపల్లె, నవంబర్ 08, ప్రభాతవార్త :**



మండలపరిధిలోని ముడుంపాడు గ్రామం ఎంజెఆర్ కాలనీ ఆరోగ్యపురంలో వెలిసిన శ్రీ శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయమునందు కార్తీక మాస మూడో శనివారం శుభ సందర్భంగా స్వామివారికి అభిషేకం పూల అలంకరణ పూజ కార్యక్రమం అనంతరం స్వామివారికి నైవేద్యం సమర్పించడం జరిగినది. అలాగే దేవాలయంలో ఉన్న ఆంజనేయ స్వామితో పాటు గరుడ స్వామి వారికి అలంకరణ అనంతరం నైవేద్య సమర్పించడం జరిగినది. ఈరోజు స్వామివారి అలంకరణనికి పూలు మరియు ఆంజనేయ స్వామికి వస్త్రాలు ఇచ్చినదాత ముడుంపాడు గ్రామం ఆరోగ్యపురంలో నివాసం ఉన్న శ్రీమతి అనూష నాగరాజు నాయక్ సమర్పించుకొన్నారని డు స్వామి అమృనాయక్ తెలిపారు.

## చట్టబద్ధమైన వృత్తికి రాజ్యాంగ రక్షణ

**(బైకు మరియు ట్యాక్సీలపై నిషేదాన్ని త'ప్పు పడుతూ కర్ణాటక హైకోర్టు తీర్పు)**

**బద్వేలు లీగల్, నవంబరు 09 ప్రభాతవార్త :**

ఏదైనా సరే చట్టబద్ధమైన వృత్తికి రాజ్యాంగం రక్షణ కల్పిస్తుందని కర్ణాటక హైకోర్టు స్పష్టం చేసింది. కర్ణాటక ప్రభుత్వం బైకు మరియు ట్యాక్సీలపై నిషేదాన్ని కర్ణాటక హైకోర్టు ధర్మాసనం త'ప్పు పడుతూ బైకు మరియు ట్యాక్సీలపై నిషేదాన్ని వ్యతిరేకిస్తూ దాఖలైన పిటీషన్‌ను ఛీఫ్ జస్టిస్ విభు బఖ్రు, జస్టిస్ సి.యం.జోషి నేతృత్వంలోని ధర్మాసనం విచారించింది. సాధారణ మధ్య తరగతి ప్రజలకు బైకు మరియు ట్యాక్సీ సేవలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని దేశంలో పదమూడు రాష్ట్రాలలో ఈ సౌకర్యం అందుబాటులో ఉందని ధర్మాసనం పేర్కొనింది. మోటారు వాహనాల చట్టం బైకు మరియు ట్యాక్సీలను నిషేధిస్తుందని కర్ణాటక ప్రభుత్వ వాదనను ధర్మాసనం త్రోసిపుచ్చుచూ బైకు మరియు ట్యాక్సీలను నడుపుతూ ఎన్నో కుటుంబాలు ఉపాధి పొందుతున్నాయని వాటి సేవలను నిషేధించడం వలన సంబంధిత బాధిత కుటుంబాలు రోడ్డున పడ్డాయని పేర్కొనింది. ప్రజల జీవనోపాధి హక్కును హరించే అధికారం ఎవరికీ ఉండదని అసహనం వ్యక్తం చేసింది. బైకు మరియు ట్యాక్సీలసేవలను మినహాయించడానికి ఉద్దేశ్యపూర్వక వైఖరిని తీసుకున్నారా? అని ప్రభుత్వాన్ని ధర్మాసనం నిలదీసింది. 'ప్రభుత్వానికి బైకు మరియు ట్యాక్సీల డ్రైవర్లపై ఎటువంటి బలవంతపు చర్యలు తీసుకోకుండా చూసుకోవాలని కర్ణాటక ప్రభుత్వ అడ్వకేట్ జనరల్‌ను ధర్మాసనం ఆదేశిస్తూ ఈ తీర్పును వెలువరించింది. ( ఊబర్ ఇండియా సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ అండ్ స్టేట్ ఆఫ్ కర్ణాటక అండ్ బ్యాచ్, కేస్ నెం. డబ్ల్యు ఎ 848/2025, డబ్ల్యు ఎ 863/2025, డబ్ల్యు ఎ 906/2025, డబ్ల్యు ఎ 962/2025, డబ్ల్యు ఎ 948/2025).

## అంతరిక్ష అన్వేషణ మిషన్ ఆవిష్కరణ



**ప్రొద్దుటూరు, నవంబర్ 8, ప్రభాతవార్త**

ప్రొద్దుటూరు ప్రాంతంలో ఏర్పాటు చేసిన స్రాటాక్స్–2025 చైతన్య భారతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ విద్యార్థులు మరోసారి తమ సృజనాత్మకతత, ప్రతిభ చాటుకున్నారు. ఏరోలాంచ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో స్రాటాక్స్–2025 సమీప అంతరిక్ష అన్వేషణ మిషన్‌ను శనివారం ఆవిష్కరించారు. ఈ మిషన్‌లో భాగంగా విద్యార్థులు రూపొందించిన పికో హీలియం బెలూన్ సాటిలైట్ సుమారు 25 నుంచి 35 కిలోమీటర్ల ఎత్తు వరకు ఎగరగల సామర్థ్యం కలిగి ఉంది. సుమారు 900 గ్రాముల బరువున్న పెలోడ్ లో ఉష్ణోగ్రత, పీడనం, ఆర్ద్రత, యువి కిరణాలు, జీపీఎస్ స్థానం వంటి వాతావరణ వివరాలను నమోదు చేసే ఆధునిక సెన్సర్లు, కెమెరాలు అమర్చారు. ఈ విషయమై కళాశాల కోఆర్డినేటర్ సందీప్ మాట్లాడుతూ ఈ సాటిలైట్ ద్వారా వాతావరణ కాలుష్యం, వర్షపాతం, ఉష్ణోగ్రత మార్పులను రియల్ టైమ్‌లో మానిటర్ చేయవచ్చన్నారు. జీపీఎస్ ట్రాకర్ సహాయంతో సాటిలైట్ ప్రయాణ మార్గాన్ని గుర్తించి, సేకరించిన డేటాను విశ్లేషించవచ్చని వివరించారు. ఈ ప్రాజెక్ట్‌లో సీబీఐటీ వివిధ విభాగాలకి చెందిన 35 మంది విద్యార్థులు సుమారు 6 నెలలపాటు కృషి చేశారని తెలిపారు. ప్రయోగాన్ని ఇండియా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ ప్రతినిధి సద్దాఫ్ హుస్సేన్ పర్యవేక్షించగా, విద్యార్థుల ప్రతిభ ప్రశంసనీయమని, రికార్డు నమోదు ప్రతిపాదనలు పంపుతున్నామని స్పష్టం చేశారు. కళాశాల ఛైర్మన్ డాక్టర్ వి.జయచంద్రా రెడ్డి మాట్లాడుతూ ఇస్రో తరహాలో అంతరిక్ష పరిశోధనలో అడుగుపెట్టిన విద్యార్థుల ఈ విజయము సీబీఐటీ గర్వకారణం అని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సీఈఓ వి. లోహిత్ రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ ప్రసన్న వెంకటేశన్, అడ్మిన్ డైరెక్టర్ డాక్టర్ జి. శ్రీనివాసులరెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రుతి ఆనందం పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## మండెం లక్ష్మీనరసింహ స్వామికి ప్రత్యేక పూజలు

**చిన్నమండెం నవంబర్ 08 ప్రబాతవార్త:**



మండలంలోని దేవగుడిపల్లి గ్రామం జల్లావాండ్లపల్లి వద్ద మాండవ్య నది వద్దున వెలసిన మహిమాన్వితుడు మండెం లక్ష్మీ నరసింహాస్వామికి కార్తీకమాసం శనివారం ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామికి అభిషేకం చేసి రంగురంగుల పుష్పాలతో అలంకరించారు. అర్చకులు స్వామికి నైవేద్యం సమర్పించి కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల వాసులే కాకుండా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

## నేడు ఉప్పరపల్లి క్షేత్రానికి విద్యారణ్య భారతి

**ప్రొద్దుటూరు క్రైం, నవంబరు 8, ప్రభాతవార్త:**

శ్రీ సద్గురు సమర్థ నారాయణ ఆశ్రమం మరియు గోశాల ఉప్పరపల్లి క్షేత్రాన్ని ఆదివారం హంపి క్షేత్రం కర్ణాటక నుంచి శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య మహా సంస్థానాధీశులు శ్రీశ్రీశ్రీ విద్యారణ్యభారతి స్వామీజీ వారు విచ్చేయనున్నారు. భక్తాదులు తప్పక విచ్చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని ఆశ్రమ నిర్వాహకులు తెలిపారు.